ఆర్.ఓ.సి.నెం.ఇ1/నీటి ఛార్జీలు/2015

విషయము:- పురపాలక సంఘం, జనగామ - ఇంజనీరింగ్ విభాగము - నీటి సరఫరా నెలవారి పన్నులు హెచ్చించుట గురించి.

సూచిక :- 1. జి.వో.ఎం.ఎస్. నెం.158, యం.ఏ., తేది.20-06-1997.
2. శ్రీయుత ఇంజనీరింగ్ ఇన్-ఛీఫ్ పి.హెచ్., హైద్రాబాద్ గారి సర్క్యులర్ నెం.1900/ఇఇ/డి & డి/టాక్సి/విఎల్-11/97, తేది.09-7-1997.
3. జి.వో.ఎం.ఎస్.నెం.303, యం.ఎ., తేది.03-08-2004.
4. The C&DMA, A.P., Hyderabad Circular Roc. No.21646/2009/F1, dt.15-02-2011.

- - - -

పురపాలక సంఘం, జనగామ మూడవ శ్రేణి నుండి 2వ శ్రేణి మున్సిపాలిటిగా జి.వో.ఎం.ఎస్. నెం.431, యం.ఎ. & యు.డి. డిపార్ట్‌మెంట్, తేది.06-10-2010 ద్వారా అప్‌గ్రేడ్ చేయబడినది. జనగామ మున్సిపాలిటీ యందు 2014-15 ఆర్థిక సం॥ము యొక్క మంచినీటి సరఫరా ద్వారా డొనేషన్లు మరియు నీటి పన్నుల ద్వారా వచ్చిన ఆదాయము రూ.38.74 లక్షలు కాగా, నిర్వహణ వ్యయం రూ.75.92 లక్షలు ఉన్నందున, ఆదాయం లోటు రూ.37.18 లక్షలు అవుచున్నది. కావున మంచినీటి సరఫరా నిర్వహణ కొరకు ఖర్చులు విపరీతముగా పెరుగుతున్న దృష్ట్యా మంచినీటి కుళాయిల నెల వారి పన్నులను హెచ్చించవలసియున్నది.

పురపాలక సంఘం నందు ప్రస్తుతం ఉన్న నీటి సరఫరా నెల వారి పన్నుల విధానము హెచ్చించుటకు ప్రభుత్వం తమ జి.వో.ఎం.ఎస్. నెం.158, యం.ఎ. తేది.20-06-1997 ద్వారా అన్ని పురపాలక సంఘములలో ప్రస్తుతము అమలులో ఉన్న రేట్లకు 50% హెచ్చించవలసినదిగా ఆదేశించియున్నారు.

సూచిక (4)లో పురపాలక సంఘంలో పెరుగుతున్న నిర్వహణ ఖర్చులను దృష్టియందుంచుకొని ఆర్థిక వనరులను పెంపొందించుకొనవలసిందిగా ఆదేశించియున్నారు. ఇట్టి ఆదేశాల ప్రకారము ప్రస్తుతము నిర్వహణ ఖర్చులను పురపాలక సంఘం భరించే స్థితిలో లేదు. కానీ తప్పదు.

కావున పై పరిస్థితులను మరియు ప్రభుత్వ ఉత్తర్వులను దృష్టియందుంచుకొని పట్టణ ప్రజలకు ఒకేసారి ఈ దిగువ తెలిపిన ప్రకారము నీటి కుళాయి ఛార్జీలు ఈ క్రింద తెలిపిన ప్రకారము పెంచుటకు కౌన్సిల్ సమీక్షించి హెచ్చింపు చేయుటకు తగు నిర్ణయము గైకొనుటకు కౌన్సిల్ ఆమోదమునకై ప్రవేశపర్చనైనది.

| క్ర. సం. | పురపాలక సంఘం, జనగామలో ప్రస్తుతము ఆమలులో ఉన్న నెలవారి ఛార్జీల రేట్లు | ప్రభుత్వ ఉత్తర్వుల నెం.303 ప్రస్తుత MA&UD తేది.3-8-2004 ప్రకారము అమలు చేయాల్సిన రేట్లు | ప్రస్తుత పరిస్థితులను దృష్టి యందుంచుకొని ప్రతిపాదించిన రేట్లు, తేది.01-10-2015 నుండి |
|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 |
| 1. | రూ.50/- నెల వారి కుళాయి ఛార్జీలు (డొమెస్టిక్) | రూ.100/- | రూ.100/- |
| 2. | రూ.100/- నెల వారి కుళాయి ఛార్జీలు (కమర్షియల్) | ------ | రూ.200/- |

పై తెల్పిన కుళాయి హెచ్చించిన రేట్లను ఆమోదించుటకు కౌన్సిల్ ముందు ప్రవేశపర్చనైనది.

**తీర్మానం నెం.283/2015** **తేది.30.09.2015**

ఆమోదించనైనది.

సం/-

ఛైర్‌పర్సన్

//నిజప్రతి//

మేనేజర్

పురపాలక సంఘం, జనగామ.